# అక్షరాస్యతతో ఆర్థిక వ్యవస్థ పటిష్టం

సిద్దిపేట, సెప్టెంబర్ 3: అక్షరాస్యతతో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పటిష్టం అవుతుందని, గ్రామీణుల్లో ఆర్థిక నైపుణ్యతే లక్ష్యంగా ఆర్బీఐ చర్యలు చేపట్టిందని ఆర్బీఐ రీజనల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్ తెలిపారు. బుధవారం నారాయణరావుపేట మండలకేంద్రంలో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వినియోగదారులు, రైతులు, మహిళా సంఘాల సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఆర్థిక నైపుణ్యతతో గ్రామీణ మహిళలు ఆర్థికంగా ఎదుగుతారన్నారు. బ్యాంకు రుణాలు, ఆర్థిక ఉత్పత్తులు, పొదుపు, పెట్టుబడులు, ఆర్థిక రక్షణ, భీమా, పెన్షన్ వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్బీఐ వారిలో చైతన్యం కల్పిస్తోందన్నారు.



సదస్సులో మాట్లాడుతున్న ఆర్బీఐ రీజినల్ డైరెక్టర్ చిన్మయ్ కుమార్

ఈ కార్యక్రమంలో ఆర్బీఐ జీఎం సుప్రభాత్, ఏజీఎం గోమతి, యూబీఐ డీజీఎం అర్విండ్ యూబీఐ రీజినల్ హెడ్ శ్రీనివాస్, లీడ్ బ్యాంకు మేనేజర్ హరిబాబు, స్థానిక బ్రాంచ్ మేనేజర్ మహేందర్, స్టాఫ్ పాల్గొన్నారు.